Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

## రాయలసీమ జిల్లాలు

గురువారం | 18 జూలై 2024 | పేజీలు 8

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి ఘన స్వాగతం



వివరాలు 2లో

## ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

### -ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



**పోరుమామిళ్ల సూర్య వాస్తవం:** ప్రజల మనోభావాలు దెబ్బ తినకుండా రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి తెలిపారు. బుదవారం పోరుమామిళ్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరికుంట్ల జ్యోతి క్షేత్ర స్థలం మరియు అభివృద్ధి వివాదంపై, అటవీ శాఖ వారికి, మరియు కాశిరెడ్డి నాయన భక్తులకు మధ్య జరుగుతున్న విషయాలను గురించి ప్రస్తావిస్తూ, గడిచిన ఐదు సంవత్సరాలలో సుమారు 113 దేవాలయాల నిర్మాణాలకు అభివృద్ధికి 29 కోట్ల రూపాయలు ప్రభుత్వం నుంచి నిధులు తెప్పించి వివిధ రూపంలో పనులు చేపించామని, ఇందులో భాగంగా కాశినాయన జ్యోతి క్షేత్రానికి కూడా పనులు సజావుగా జరిగేందుకు అందరి అధికారులతో మాట్లాడి ఫైల్ ను గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మీటింగ్లో ఫైల్ పెట్టి అక్కడ నుంచి కేంద్ర ఫారెస్ట్ మినిస్టర్ దగ్గర ఫైల్ ఉంచామని ఇంతలో ఎన్నికల కారణంగా అది అక్కడే నిలిచిపోయిందని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాలన యంత్రాంగం జ్యోతి క్షేత్రంలో ఉన్న కాశి నాయన సమాధి అభివృద్ధికి కుంటు పడకుండా చూడాలని ఆయన తెలిపారు. ఈ ప్రాంత ప్రజల మనోభావాలు దెబ్బ తినకుండా చూడాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధుల పైన ఉందని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేలు మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రమణారెడ్డి జ్యోతి క్షేత్రంవేద పండితులు పాల్గొన్నారు.

## ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన హర్షవర్ధన్ రాజు

### -స్పందన సమస్యలపై ప్రత్యేక దృష్టి

### -జిల్లాలో గంజాయి నిర్మూలకు కృషి





**కడప బ్యూరో సూర్య వాస్తవం :** వైఎస్ఆర్ జిల్లా ఎస్పీగా పి. హర్షవర్ధన్ రాజు బుధవారం ఉదయం 11 గంటలకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ జిల్లాకు ఎస్పీగా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రజలకు అందించాల్సిన అన్ని సేవలను సమిష్టిగా అందిస్తామన్నారు. రూల్ ఆఫ్ లాకు లోబడి విధులు నిర్వహిస్తామన్నారు. ప్రతి సోమవారం జరిగే స్పందనలో వచ్చే సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు కృషి చేస్తానన్నారు. జిల్లాలో ఉన్న ఇతర సమస్యలు, నేరాల పట్ల అధ్యయనం చేసిన తర్వాత అన్నీ సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. తొలుత హర్షవర్ధన్ రాజుకు వేదపండితులు స్వాగతం పలికి ఎస్పీ కార్యాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్ఎస్. కృష్ణారావు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎల్. సుధాకర్, సెబ్ అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం

మిగతా 2లో

## మాధవరం-1లో ధోబీఘాట్ కబ్జా

**సిద్దవటం (సూర్యవాస్తవం):** సిద్దవటం మండలంలోని మాధవరం-1 గ్రామంలోని ఎస్.కే.ఆర్ నగర్లో ఉన్న ధోబీఘాట్ స్థలాన్ని కబ్జా చేసేందుకు తొట్లను కొందరు కూల్చేశారు. యంత్రంతో చదునుచేసి ఆ స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారు. స్థానికంగా ఉన్న రజకుల జీవనోపాధి నిమిత్తం చేనేత క్లస్టరు భవనాల సమీపంలో ఇరవై ఏళ్ల కిందట అధికారులు ధోబీఘాట్ కోసం నీటి తొట్లు, మరికొన్ని నిర్మాణాలు చేశారు. బోరు, మోటారు కూడా ఏర్పాటు చేయగా అప్పట్లో కొంతకాలం రజకులు అక్కడ తమ వృత్తి పనులు నిర్వహించారు. కొంతకాలం తర్వాత భూగర్భజలాలు అడుగంటడడంతో పాటు బోరు మరమ్మతులకు గురైంది. దీంతో దోబీఘాట్ నిరుపయోగంగా మారింది. రెండు రోజుల కిందట కొందరు అక్రమార్కులు ఆ స్థలాన్ని కబ్జా చేసేందుకు రాత్రికి రాత్రే నీటి తొట్లను యంత్రంతో కూల్చి వేసి చదును చేశారని స్థానికులు చెప్పారు. సుమారు 50 సెంట్ల వరకు ఉన్న స్థలం విలువ సుమారు రూ. 25 లక్షలు ఉంటుందని స్థానికులు తెలిపారు. ఈ విషయమై మాధవరం వీఆర్వో గౌస్ బాషా మాట్లాడుతూ స్థానికులు కొందరు తహసీల్దారుకు ఫిర్యాదు చేయగా సంఘటనా స్థలాన్ని పరిశీలించి, విచారణ చేపట్టామని చెప్పారు.



## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు ఆనందకరం

### - ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి





**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు ఆనందకరమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం రద్దు చేసినందుకు చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ దుర్మార్గమైన చట్టమని, రైతులకు ఇది దుర్మార్గమైన సర్వే అన్నారు. ప్రజల భూములపై జగన్ సర్వే రాళ్ళు ,పేరు, పాసు పుస్తకాలపై జగన్ ఫోటోలు వేయడం సరైన చర్య కాదన్నారు. గుజరాత్ రాష్ట్రంలో భూమి అక్రమదారుడు కోర్టులో రుజువు చేసుకోవాలని, అలాంటి చట్టం ఏపీలో రావాలని ఆకాంక్షించారు. వైసీపీ ఐదు సంవత్సరాల పాలనలో జరిగిన అక్రమాలపై టిడిపి ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయనుందని, గత వైసీపీ ప్రభుత్వ పాలనలో పది వేల కోట్లు రూపాయలు దోచుకున్నారని ఆధారాలతో సహా బయటపెడుతున్నామని వివరించారు. ప్రొద్దుటూరు లో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఆయన అన్న ఎక్కడ పడితే అక్కడ భూములను ఆక్రమించుకున్నారని, ఇసుక దందా అంతా ఇంతా లేదని విమర్శించారు. ఋషికొండలో కోట్లు ఖర్చు పెట్టి ప్యాలెస్ కట్టుకున్నారని దుయ్యబట్టారు. ఇసుక డంపు విధానం పెట్టారని, ప్రొద్దుటూరులో డంపు పెట్టాలని కలెక్టర్ ని అడుగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు ఇ.వి. సుధాకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు తలారీ పుల్లయ్య, ఎర్రన్న, మాజీ పట్టణాధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
గురువారం
18 జూలై 2024

## ఏకలవ్య జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు



**పామిడి రూరల్ సూర్య వాస్తవం:** నమ్మకానికి ప్రతిరూపంగా నిలిచినటువంటి ఏరుకు ల కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి. ఏకలవ్య జయంతి సందర్భంగా బుధవారం పామిడి మండలం ఎద్దులపల్లి గ్రామం నందు ఏకలవ చిత్రపటానికి పూలమాలలు చేశారు అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ వెంకట రమణమ్మ భర్త వీరాంజనేయులు మాట్లాడుతూ ఎద్దులపల్లి గ్రామంలో ఏకలవ జయంతి చాలా సంతోషంగా ఉంది ఎందుకంటే గ్రామంలో అందరూ సమానంగా ఉండాలని ఉద్దేశంతోనే జయంతి సందర్భంగా నేను ముఖ్యఅతిథిగా పాల్గొనడం అదృష్టమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మారెప్పగ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుత్తి కోటను అభివృద్ధికీ తోడ్పడండి..



**గుత్తి(సూర్య వాస్తవం)**గుత్తి కోట అభివృద్ధిపై కోటగైడ్ రమేష్ మాట్లాడుతూ అత్యంత పురాతనమైన అద్భుతమైన శిల్పకళా కోట ప్రహరీ పురాతనమైన దేవాలయాలు గుర్రపు,ఏనుగు శాలాలను అభివృద్ధి పర్చాలన్నారు.రెండువేల సంవత్సరాల చరిత్ర కలిగిన గుత్తి కోటను అభివృద్ధి పరిస్తే టూరిజం అభివృద్ధి పెరుగుతుంది అదేవిధంగా పర్యాటకుల సంఖ్య కూడా పెరుగుతుందన్నారు.గుత్తి చుట్టుపక్కల 60 కిలోమీటర్ల మేర గుత్తి కోట ను సూచిస్తూ కోటపైన పురాతన కట్టడాల చరిత్రను వివరిస్తూ సూచిక బోర్డులను గుత్తి కోట పైన నీళ్లు కోట వద్ద పార్కులు పడిపోయిన కట్టడాలను పునర్నిర్మిణం చేసి హరిత హెూటల్ ఏర్పాటు కృషి చేయాలని కిలో పర్యాటక అధికారి జయ కుమార్ బాబుకు విన్నపించారు. అలాగే కోటపైన రోప్‌వే ఏర్పాటుకోసం గతంలో ప్రతిపాదనలు పంపినప్పటికీ ఎటువంటి అభివృద్ధిని నోచుకోలేదని గుత్తి పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి నాయకులు కోట గైడ్ రమేష్,రామకృష్ణ, జ్ఞానేశ్వర్ రెడ్డి, హరి ప్రసాద్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## డి.ఇ.ఓ ఫూల్ భాషోపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** డి.ఇ.ఓ ఫూల్ భాషోపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, అధ్యక్షులు అంకాల్ కొండయ్య తెలిపారు. స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో బుధవారం డిఇఓ ఫూల్ లోని ఉర్దూ పండితులు లను కలిసి గత నాలుగేళ్లుగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఎస్. ఎల్. టి. ఏ (రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ) కృషి వలన కొన్ని జిల్లాల్లో పూర్తి గా భాషోపాధ్యాయులు ఉన్నతీకరించబడారని తెలిపారు. రెండు మూడు జిల్లాల్లో మిగిలి డీఈఓ ఫూల్ లో ఉన్న తెలుగు, హిందీ, ఉర్దూ పండితులు వారి కేడర్ పోస్ట్ రద్దు కావడంతో గత నాలుగేళ్లుగా సరైన ఖాళీలు కేటాయించబడక ప్రతి బదిలీల్లోను బలవంతంగా మార్చబడుతూ ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. వీరందరినీ ఉన్నతీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర కోశాధికారి భోగా గంగాధర్, ఉపాధ్యక్షులు సాయికుమార్,ఉర్దూ పండితులు రోషన్,కుర్దూస్,ఎగ్బాల్ షేర్ ఖాన్ ఇంకా పదిమంది మహిళా ఉర్దూ ఉపాధ్యాయురాళ్ళు పాల్గొన్నారు.




**కదిరి మునిసిపాలిటీ వలిసాబ్ రోడ్డు 25 వార్డు కు చెందిన టీడీపీ యువ కార్యకర్త బాబా మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ భౌతికాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.**

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి ఘన స్వాగతం

**అన్నమయ్య సూర్య వాస్తవం:** కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రివర్యులు నితిన్ గడ్కరి మదనపల్లి పర్యటన సందర్భంగా బుధవారం మదనపల్లె పట్టణంలోని చిప్పిలి గ్రౌండ్ నందు ఏర్పాటుచేసిన హెలిపాడ్ కు మధ్యాహ్నం 2.45 గంటలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్యులకు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, తదితరులు కేంద్రమంత్రివర్యులకు పుష్ప గుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం చిప్పిలి హెలిప్యాడ్ నుండి మదనపల్లెలోని సత్సంగ్ ఫౌండేషన్ కు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి బయల్దేరి వెళ్లారు.

## ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన హర్షవర్ధన్ రాజు




**(మొదటి పేజీ తరువాయి)**సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్, వన్ టౌన్ సిఐ భాస్కర్ రెడ్డి, ఎస్ఐ మధుసూదన్ రెడ్డిలు ఎస్పీకి పూలబొకేలు అందించి స్వాగతం పలికారు.

**కడప నూతన ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రస్థానం**

వైయస్సార్ జిల్లా నూతన ఎస్పీగా నియమితులైన హర్షవర్ధన్ రాజు 2013 బ్యాచ్ కు చెందినవారు. ఈయన నెల్లూరు జిల్లా కావలిలో ప్రాథమిక ప్రాథమికోన్నత ఇంటర్ విద్యను, జేఎన్టీయూ అనంత పురంలో ఇంజినీరింగ్ విద్యను పూర్తి చేశారు. ఆయన తల్లిదండ్రులు ఇద్దరూ ఉపాధ్యాయులే.. ఆయన తొలిసారిగా అవనిగడ్డలో ఎస్డీపీఓగా పనిచేశారు. గతంలో అన్నమయ్య జిల్లా ఎస్పీగా పని చేశారు. ప్రస్తుతం తిరుపతి ఎస్పీగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు.

## ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా చర్యలు చేపట్టాలి

**కాశి నాయన సూర్య వాస్తవం,** బద్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం లోని ప్రజల మనోభావాలు దెబ్బ తినకుండా గట్టి చర్యలు చేపట్టాలని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎం ఎల్ సి డి. సి గోవిందరెడ్డి తెలిపారు. పోరు మామిళ్ళ లోని ఆ పార్టీ కార్యాలయంలోఆయనమాట్లాడుతూ వరికుంట్ల సమీపం లోని జ్యోతిక్షేత్ర స్థలం అభివృద్ధి వివాదం పై అటవీశాఖ వారికి, కాశి రెడ్డి నాయన భక్తులకు మధ్య జరుగుతున్న విషయాలను గురించి ప్రస్తావిస్తూ గడచిన ఐ దే ళ్ళ లో సుమారు 113దేవాలయాల నిర్మాణాల అభివృద్ధికి రూ 29కోట్లు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి వివిధ రూపంలో అభివృద్ధి పనులు చేయించామని ఇందులో భాగంగా కాశి నాయన జ్యోతి క్షేత్రానికి కూడా పనులు సజావుగా జరిగేందుకు ఆధి కారు లందరితో చర్చించి సంబంధిత ఫైల్ ను గత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సమావేశాల్లో ఫైలును గురించి చర్చించి అక్కడనుంచి అటవీశాఖ మంత్రి వద్దకు పంపించారు. ఇంతలో ఎన్నికలు రావడం తో ఆ ఫైల్ అక్కడే ఆగిపోయిందని, ప్రస్తుతం వున్న ప్రభుత్వం పాలన యంత్రాంగం జ్యోతి క్షేత్రంలో వున్న కాశి నాయన దేవాలయం అభివృద్ధి పనులు కుంటు పడకుండా, ఈ ప్రాంత ప్రజల మనోభావాలు దెబ్బ తినకుండా చూడాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధుల పైన వుందని తెలిపారు. ఈ కార్య క్రమం లో బద్వేల్ మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రమణారెడ్డి క్షేత్రం వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## మొహరం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**పుల్లంపేట సూర్య వాస్తవం :** పుల్లంపేట మండలం టి.కమ్మపల్లి పంచాయతీలోని టి.బలిజపల్లి, గ్రామస్తులు మోడెం ఈశ్వరయ్య, మరియు కృష్ణం పల్లి గ్రామస్తులు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పాల్గొని మొహరం సంబరాలు గురించి తెలుసుకుని, సంతోషిస్తూ గ్రామ ప్రజలు ఏదైనా సమస్యలు ఉంటే మా దృష్టికి రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపనంద రెడ్డి కి, తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోమండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, మోడెం ఈశ్వరయ్య, పోలు ప్రేమ కుమార్, నర్సాపురం శివాజీ జనసేన నాయకులు పసుపులేటి వెంకటరమణ,కొండేటి చంగయ్య, కుప్పాల మల్లికార్జున, కంబాల సురేష్, చంద్రమోహన్, యనమల సుబ్బయ్య మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, జనసేన, బిజెపి,నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోరుమామిళ్లలో ఘనంగా మోహరం వేడుకలు



**పోరుమామిళ్ల సూర్య వాస్తవం:** పోరుమామిళ్ల పట్టణంలో అంగరంగ వైభవంగా బుధవారం మొహరం వేడుకలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం నియోజవర్గంలో ఎక్కడ జరగని విధంగా మోహరం వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతాయి. ఈ పీర్ల ఊరేగింపు చూసేందుకు చుట్టుపక్కల గ్రామీణ ప్రజలు తండోపతండాలుగా వచ్చి, హిందూ ముస్లింలు, కుల మతాలకతీతంగాపాల్గొని వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోఎస్సై తిమోతి,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా తొలి ఏకాదశి పండుగ వేడుకలు



**దువ్వూరు, సూర్య వాస్తవం :** దూరు మండలంలోని అన్ని గ్రామాలలో తొలి ఏకాదశి పండుగను ఘనంగా నిర్వహించుకు న్నారు. బుధవారం తొలి ఏకాదశి పండుగ సందర్భంగా పాత దువ్వూరు లోని భీమలింగేశ్వర దేవస్థానం నందు శ్రీ కోదండరామస్వామి దేవస్థానం నందు అలాగే గుడిపాడు, కాన గూడూరు, ఇడమడక, కృష్ణం పల్లె,పెద్ద జొన్నవరం, మూడిండ్లపల్లె, నీలాపురం, మదిరేపల్లె, చిన్న సింగనపల్లె, గొల్లపల్లె చల్లబషాయపల్లె, మీర్జాకాన్ పల్లె,చింతకుంట, ఏ ఎస్ పల్లె, బుక్కయ్యపల్లె, మాచనపల్లె, తదితర గ్రామాలలోని దేవాలయాలలో విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ జరిగింది. కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారికి కాయాకర్పూరాలను నైవేద్యంగా సమర్పించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందచేశారు.

## ఎస్పీకి మాజీ డిప్యూటీ మేయర్ అభినందనలు

**కడప సూర్య వాస్తవం:** జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన హర్షవర్ధన్ రాజు ను మాజీ డిప్యూటీ మేయర్ టిడిపి నేత ఆరిఫుల్లా కలిసి అభినందనలు తెలిపారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన హర్షవర్ధన్ రాజును ఈ సందర్భంగా ఆరిఫుల్లా పులగొచ్చా సమర్పించి దుశ్యాలతో ఘనంగా సత్కరించారు. కడప జిల్లా ఎస్పీ గా రావడం పట్ల ఆరిఫుల్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో శాంతిభద్రతల నిర్వహణ విజయంలోను జిల్లా ఎస్పీకి తమవంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఆరిఫుల్ల చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయుకులు అబ్దుల్లా పాల్గొన్నారు.



## ఘనంగా మొహర్రం వేడుకలు



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): మొహరం పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో కొలువుదీరిన పీర్లను ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక సుందరాచార్యుల వీధిలోని పీర్లచావిడిలో పీర్లను కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేశారు. పూలతో అలంకరించారు. నడింపల్లిలోని పీర్ల చావిడిలోని పీర్లకు ప్రత్యేక పూజలు చేసి పురవీధుల్లో డప్పు వాయిద్యాల మధ్య ఊరేగించారు. కులమతాలకు అతీతంగా హిందూ, ముస్లిం, క్రైస్తవులు పీర్లను దర్శించి చక్కెర, బూందీలను చదివింపులు చేశారు.

## నేటి నుంచి నరసా పురం లో పీర్ల ఊరేగింపు ఉత్సవాలు

కాశి నాయన సూర్య వాస్తవం: హిందువులు, ముస్లింలే కాక అన్ని మతాల వారు అన్ని కులాల వారు ఐక్యత తో ఆనందో త్సాల నడుమ జరుపుకొనే పండుగ ఉత్సవాలలో పీర్ల పండుగ ఒకటి. ప్రతి సంవత్సరం మొహరం నెలలో ఈ పండుగ ఉత్సవాలు నిర్వహిస్తారు. వివరాలలో కెళితే ప్రతి సంవత్సరం మొహరం నెలలో అమావాస్య తరువాత నెల పొడుపు చూసి పెట్టెలు దించుతారు. అనగా ప్రతి ఏడాది ఉత్సవాలు ముగిసిన వెంటనే పీర్లను పెట్టెలలో భద్ర పరచి అట్టవల పైన పెడతారు. తిరిగి మొహరం నెలలో అమావాస్య తరువాత నెల పొడుపు చూసి పండుగ ఉత్సవాలు ప్రారంభిస్తారు. అలాగే కిందకు దించిన పెట్టెలలోని పీర్లను నిగనిగ లాడెల తోమించి పీర్ల చావిడిలో నిలుపుతారు. అనంతరం ఉత్సవాలు నిర్వహిస్తారు . కాశి నాయన మండల కేంద్రమైన నరసాపురం లో గురు వారం చిన్నసర్గిసు, శుక్రవారం సందు అంటే పగలు సర్గీసు, శనివారం పెద్ద సర్గీసు, ఆదివారం నీళ్ళ బడటం అంటే పేర్లను ఏటికి తీసుకు వెళతారు. ఇంతటితో ఉత్సవాలు ముగుస్తాయి. అయితే తిరిగి మూడవ రోజు జాతర్లు నిర్వహించే వారు. అయితే జాతర్లు నిర్వహించడం, మానేశారు. మండలంలో నరసాపురం లోని సెట్టిగారి వీధిలో, అంబవరం, ఉప్పలూరు, వరికుంట్ల, మూల పల్లె, గంగన పల్లె, గొంటు వారి పల్లె తదితర గ్రామాల్లో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలు తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాల నుండి ప్రజలు పాల్గొంటారు.

## సెప్టెంబర్ 28, 29 తేదీల్లో టైప్ రైటింగ్ పరీక్షలు



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): సెప్టెంబర్ 28, 29 తేదీలలో టైప్ పరీక్షలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ టైప్ రైటింగ్ అండ్ షార్ట్ హేండు ఇన్స్టిట్యూట్ అసోసియేషన్ కార్య నిర్వాహక కార్యదర్శి మరియు స్థానిక శ్రీనివాస టైప్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ గిద్దలూరు శ్రీనివాసులు తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ వారిచే నిర్వహించు మ్యాన్యువల్ టైప్ రైటింగ్ పరీక్షలను స్టేట్ టెక్నికల్ బోర్డు వారు సెప్టెంబర్ 28, 29 తేదీలలో టైప్ పరీక్షలను ఇంగ్లీష్, తెలుగు భాషలలో లోయర్, హైయ్యర్ గ్రేడ్ మరియు హైస్పీడ్ పరీక్షలను, ఇంగ్లీష్ జూనియర్ గ్రేడ్ పరీక్షలను, హిందీ లోయర్, హైయ్యర్ గ్రేడ్ పరీక్షలను రాష్ట్ర వ్యాప్తంగా 35 కేంద్రాలలోను, తెలుగు, ఇంగ్లీష్ షార్ట్ హేండు పరీక్షలను సెప్టెంబర్ 21, 22 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా 6 కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. విజయవాడ షార్ట్ హేండు కేంద్రమును రద్దు చేసి, గుంటూరు నందు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షలకు ఇంకా 75 రోజుల సమయం ఉన్నందు వలన, వెంటనే స్థానికంగా ఉన్న టైప్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ వారిని సంప్రదించి, సకాలంలో పరీక్ష ఫీజులు చెల్లించి, పరీక్షలలో కృతార్థులై, త్వరగా ఉద్యోగాలు పొందవచ్చునని ఆయన సూచించారు.

## సద్గురు యోగి నారాయణ సన్నిధిలో శ్రీకాంత్ స్టూడియో అధినేత



రాజంపేట సూర్య వాస్తవం : కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా కర్ణాటక, ఆంధ్ర ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న కాలజ్ఞాన భవిష్యవాణి సద్గురు యోగి నారాయణ స్వామివారిని బుధవారం తొలి ఏకాదశి సందర్భంగా గో సంరక్షణ సేవాసమితి అధ్యక్షులు, శ్రీకాంత్ స్టూడియో అధినేత వర్తిబోయిన శ్రీధర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర కర్ణాటక రాష్ట్రంలో ఉన్నటువంటి చిక్ బల్లాపూర్ కయ్యవరంలో వెలిసిన సద్గురు యోగి నారాయణ సన్నిధిలో గత నాలుగు రోజులుగా భవిష్యవాణి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో పుణ్యకార్యం అన్నారు. మానసిక ప్రశాంతతకు ఆలయాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. సద్గురు యోగి నారాయణస్వామిని దర్శించుకునేందుకు రెండు రాష్ట్రాల నుండి భక్తుడు పెద్ద సంఖ్యలో రావడం జరుగుతోందన్నారు.

# రేష్మా హత్య కేసులో నిందితుని అరెస్టు చేసిన పోలీసులు



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): అన్వర్ బాష అనే వ్యక్తిని అతని భార్య రేష్మాను హత్య చేసిన కేసులో రూరల్ పోలీసులు అరెస్టు చేశారని డీఎస్పీ మురళీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ మండలంలోని సోములవారిపల్లి పంచాయతీ పరిధిలోని ప్రొద్దుటూరు యర్రగుంట్ల రోడ్డులోని పాల కేంద్రం వెనక వైపు గల రిజర్వు ఫారెస్టులో, అమృతనగర్ కు చెందిన షేక్ అన్వర్ బాష అనే వ్యక్తి తన భార్య అయిన రేష్మాను హత్య చేసిన కేసులో మృతురాలి అన్న ముకుంధర్ బాష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తుండగా, మంగళవారం మధ్యాహ్నం షేక్ అన్వర్ బాష అమృత నగర్ లోని కొత్తపల్లి సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి వద్ద హాజరై, తన భార్య రేష్మా పై అనుమానంతో, తన భార్యకు విడాకులు ఇచ్చి రెండవ పెండ్లి చేసుకోవాలని, తన భార్య విడాకులు ఇవ్వనందుకు గాను, 12వ తేదీన పెన్నానగర్ నుండి పార్క్ కు పోదామని చెప్పి పార్క్ కు పిలుచుకొని పోయి, అక్కడ నుండి పాలకేంద్రం వెనకవైపున వున్న ఇసుకదిన్నెలలోకి తన భార్య ను పిలుచుకొని పోయి, ఆమెను గొంతు నులిమి, చున్నీతో గొంతుకు గట్టిగా బిగించి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేసినట్లు నిందితుడు అన్వర్ బాష నేరం ఒప్పుకున్నాడని, అన్వర్ బాషను ప్రొద్దుటూరు రూరల్ సిఐ కె.రమణా రెడ్డి అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి ఒక మోటార్ సైకిల్ ను, 2 సెల్ ఫోన్ లను, మరియు హత్య చేయడానికి ఉపయోగించిన చున్నీని స్వాధీనం చేసుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డి రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

### -జర్నలిస్టులపై విజయసాయి రెడ్డి వ్యాఖ్యలు సరైనవి కావు... జర్నలిస్టు జేఏసీ



పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):మీడియా ప్రతినిధుల పై వైసిపి రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి చేసిన అనుచిత, అవమాన అహంకార మాటలను ఉపసంహరించుకుని జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని పత్తికొండ ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షుడు బి.ఎం.సాల్ రంగడు,ఏపీజేఏఫ్ తాలూకా నాయకులు మహా టీవీ రిపోర్టర్ మల్లికార్జున డిమాండ్ చేశారు.బుధవారం జర్నలిస్టుల జేఏసీ అధ్వర్యంలో స్థానిక నాలుగు స్తంభాల కూడలి దగ్గర నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టి ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గౌరవ సలహాదారుడు ఎం.నాగరాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జేఏసీ నియోజకవర్గ నాయకులు బి.ఎం.సాల్ రంగడు,జిల్లా నాయకులు రాజేష్ గౌడ్,ఇర్ఫాన్,గౌరవ అధ్యక్షులు ఎం.రంగన్న,సురేష్ లు పాల్గొని వారు మాట్లాడుతూ.విజయసాయి రెడ్డి,దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పై వస్తున్న వ్యవహారం గురుంచి విజయసాయి రెడ్డిని ప్రశ్నించిన మీడియా ప్రతినిధులను ఏరా పోరా అంటూ మీ పిల్లలు మీకే పుట్టారా అంటూ అవమానించారు.రాజ్యసభ సభ్యులుగా బాధ్యత మైన పదవిలో ఉంటూ సభ్యత లేకుండా మాట్లాడిన తీరు సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉంది అన్నారు.గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జర్నలిస్టులపై పలుచోట్ల దాడులు చేసిన విధానాన్ని మరువక ముందే ఇలాంటి అనుచితమైన పదజాలాలు మాట్లాడడం సరికాదని ఇలాంటి వ్యక్తిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి రిమాండ్ కు పంపాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు జర్నలిస్టులకు ప్రత్యేక చట్టాలను అమలు చేసి జర్నలిస్టులపై దాడులు దిగడానికి భయపడే విధంగా కట్టినమైన చట్టాలు తీసుకొని రావాలని ప్రభుత్వానికి కోరారు. అనంతరం గాంధీ మహాత్మా విగ్రహానికి పూలు దండలు వేసి డిమాండ్లతో కూడిన వినతపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు మధుబాబు,లక్ష్మీనారాయణ, మంజునాథ్.సుల్తాన్,పోస్ట్ బాషా,గోవర్ధన్ నాయుడు,రాజుగోపాల్,షఫీ, పవన్ జాఫర్,రాజు,నాగేశ్వరావు,బద్రీనాథ్, సిఐటియు డివిజన్ నాయకులు డివిజన్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యం..... ప్రభుత్వం సీరియస్....

### -ఇద్దరు పోలీస్ అధికారులపై వేటు

కర్నూలు (సూర్య వాస్తవం): రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన నంద్యాల జిల్లా ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో బాలిక అదృశ్యం ఘటనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. విధుల పట్ల నిర్లక్ష్యం, క్రమశిక్షణ ఉల్లంఘించిన ఇద్దరు పోలీసు అధికారులను కర్నూల్ రేంజ్ డీఐజీ సీహెచ్ విజయరావు సస్పెండ్ చేశారు.నందికొట్కూరు రూరల్ సీఐ విజయ భాస్కర్, ముచ్చుమర్రి పోలీసు స్టేషన్ ఎస్సై ఆర్. జయశేఖర్ లపై వేటు వేస్తూ కర్నూల్ రేంజ్ డీఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కర్నూలు రేంజ్ డిఐజి హెచ్చరించారు. ముచ్చుమర్రి ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. బాలిక మృతదేహం కోసం ముమ్మురంగా గాలిస్తున్నారు. జులై 7న ఆడుకోవడానికి వెళ్లిన బాలికను ముగ్గురు మైనర్ బాలురు లైంగిక దాడి చేసి చంపేశారని,



మృతదేహాన్ని కేసీ కెనాల్ లో పడేసినట్టు నంద్యాల ఎస్పీ అదిరాజ్ తెలిపారు. తమ పిల్లలు దొరికి పోతారనే భయంతో నిందితులు కుటుంబీకులు బాలిక మృత దేహానికి రాళ్లు కట్టి పుట్టిలో తీసుకెళ్లి కృష్ణా నదిలో పడేశారని వెల్లడించారు.

## వీరభద్ర స్వామిని దర్శించుకున్న నూతన ఎస్పీ దంపతులు

రాయచోటి సూర్య వాస్తవం: శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం నందు అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీవి విద్యాసాగర్ నాయుడు కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు జిల్లా దేవాదాయ శాఖ అధికారి శ్రీ శ్రీ విశ్వనాధ్ ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీ డి.వి రమణారెడ్డి గారు ఆలయ సంప్రదాయం ప్రకారం వీరికి విశేష పూజలు నిర్వహించినారు. దేవస్థాన అర్చక స్వాములు, స్వామి అమ్మ వార్ల విశిష్టత వివరించి తీర్థప్రసాదాలు అందజేసినట్టు తెలియజేసినారు. అని ఆలయ ఈవో డివి రమణారెడ్డి తెలియజేశారు.



## తొలి ఏకాదశి దేవాలయంలో పూజలు



**పామిడి సూర్య వాస్తవం:** పట్టణంలోని శ్రీఅనంత గజగరుడ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో (తగ్గు దేవాలయం లో) ఆషాడ మాసం రెండో వారం లోతొలి ఏకాదశి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు.మరియు మరికొన్ని. పరిసర పరిసర ప్రాంతాల వారందరూ కలిసి ఉదయం 4:00 కు  అభిషేకం, అర్చన వేద పండితుడు విశ్వనాథ శర్మ గావించారు. విష్ణు సహస్రనామ పారాయణం పాటించారు. భక్తిగితాలాపన గావించారు. మూల విరాట్ కు ప్రత్యేక పూలతో అలంకరణ చేశారు. శ్రీదేవి, భూదేవి సహిత లక్ష్మీనారాయణ స్వామి వార్లను పల్లకిలో ఉంచి గోవింద నామ స్మరణ తో ఆలయం చుట్టూ భక్తాదుల ఆధ్వర్యంలో పల్లకి సేవ చేశారు. అనంతరం కమిటీ సభ్యులు ఆలయ పూజారి మాట్లాడుతూ.తొలి ఏకాదశి సందర్భంగా గత కొన్ని సంవత్సరాల నుండి ఈ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది ఏకాదశి రోజు ఉపవాసం ఉండి స్వామి వారిని దర్శించుకుంటే వారి కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాస నమ్మకమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భక్తాదులు కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు



**మైదుకూరు సూర్య వాస్తవం:** జనసేన పార్టీ మీడియా హెడ్,అధ్యక్షుల వారి రాజకీయ సలహాదారు,శాసనమండలి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్సీ హరి ప్రసాద్ గారికి శుభాకాంక్షలు తెలియజేసిన మైదుకూరు నియోజకవర్గం జనసేన నాయకుడు గోశెట్టి చిలుంగారి కృష్ణమూర్తి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సందర్భంగా రాబోవు జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గట్టిగా ముందుకు తీసుకుపోవాలని సూచించడంజరిగింది.కార్యక్రమంలో కడప జిల్లాలలోని కమలాపురం, పులివెందుల, జమ్మలమడుగు కడప నియోజకవర్గ భాద్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి: పార్లమెంట్ అధ్యక్షులు

**రాజంపేట సూర్య వాస్తవం :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలని పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు కార్యకర్తలకు సూచించారు. బుధవారం రాజంపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం నందు రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం ప్రాంతానికి చెందిన గ్రామ మాజీ ఉప సర్పంచ్ భోగా శంకరయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజును కలిశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులకు కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటానని,భరోసానిస్తూ తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వారికి బాసటగా నిలవాలని తనని కలిసిన నాయకులకు ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో కొత్త మాధవరం ఉపసర్పంచ్ భోగ శంకరయ్య, వార్డు మెంబర్ సోమనారాయణ, గుంటా ప్రసాద్,ఆలూరు నందకిషోర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామ, వార్డు వాలంటీర్ల నియామకాలలో దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పించాలి

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** గ్రామ, వార్డు వాలంటీర్ల నియామకాలలో దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పించాలని వి.హెచ్.పి.ఎస్ దివ్యాంగుల రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్ కోరారు. బుధవారం పట్టణంలోని వి.హెచ్.పి.ఎస్. ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి మండి కాంప్లెక్స్ లోని రూముల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మార్పీఎస్  వ్యవస్థాపకులు మందకృష్ణ కి దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి, పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సమాజం అభివృద్ధి చెందిందంటే దానికి మూల కారణం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అని, దివ్యాంగుల పెన్షన్ 3000 నుంచి 6000 పెంచుటకు పోరాటం చేసిన ఆయనకు దివ్యాంగుల అందరూ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. దివ్యాంగులలో చాలామంది చదువుకొని నిరుద్యోగులుగా ఉన్నారని, కొంతమంది దివ్యాంగులు గత ఐదు సంవత్సరాలుగా గ్రామ వార్డు వాలంటీర్ గా సేవలు చేయడం జరిగిందని, కొంతమంది రాజకీయ నాయకులు బలవంతంగా రాజీనామాలు చేయించారని, దివ్యాంగులు ఏపని చేయలేని దినస్థితిలో ఉన్నారని, కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యను తీసుకొని వెళ్లి దివ్యాంగులైనటువంటి గ్రామ /వార్డు వాలంటీర్లను తిరిగి నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



గ్రామ/ వార్డు వాలంటీర్స్ నియామకలలో గతంలో పనిచేసిన (దివ్యాంగులు ) వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి తిరిగి నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్, జాతీయ అధ్యక్షులు అందే రాంబాబు, గోపాల్ రెడ్డి, వై చలపతిరావు, ఖాజా మొయిద్దీన్ ,యదార్థుడు లలితమ్మ సావిత్రి, రషీద్, దివ్యాంగులు పాల్గొన్నారు.

## 12వ పిఆర్సీని మెరుగైన ఫిట్ మెంట్‌తో ప్రకటించాలి

### - ఏపిటిఎఫ్ రాష్టఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** 12వ పిఆర్సీని మెరుగైన ఫిట్ మెంట్ తో ప్రకటించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ. శ్యాంసుందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎపిటిఎఫ్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎపిటిఎఫ్ రాష్ట ఉపాధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని, 12వ పిఆర్సీ అమలులో జాప్యం జరిగే అవకాశం ఉందని, కావున వెంటనే మధ్యంతర భృతిని ప్రకటిచాలన్నారు. 11వ పిఆర్సీలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు తీవ్రంగా నష్టపోయారన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి నెలరోజులైనా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయలేదన్నారు. 11వ పిఆర్సీ బకాయిలను,కరువుబత్యం బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. సరెండర్ లీవు బకాయిలను,ఎపిజియల్ఐ బకాయిలను చెల్లించాలన్నారు. సిపియస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. జిపియస్ చట్టాన్ని రద్దుచేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలనుంచి 3,4,5 తరగతులను విభజించి ఉన్నతపాఠశాలలలో విలీనం చేయడంవల్ల ప్రాథమిక పాఠశాలలు నిర్వీర్యం అయ్యాయని దానికి కారణమైన జిఓ 117 ను రద్దుచేయాలన్నారు. ప్రభుత్వపాఠశాలల్లో ఆంగ్లమాధ్యమంతో పాటు తెలుగుమాధ్యమంను కూడా సమాంతరంగా కొనసాగించాలన్నారు. ఉన్నతపాఠశాలలలో సిబిఎస్ ఇ,ఐబి ,టోఫెల్ సిలబస్ లను రద్దుచేయాలన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలలు




లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుని, వ్యాయామోపాధ్యాయుని పోస్టులను మంజూరు చేయాలన్నారు. బోధనకు ఆటంకం కలిగించే అనవసర యాప్ లను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. నెలవారీ పదోన్నతులను చేపట్టాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘాలతో చర్చించాలన్నారు. ఈ సమావేశంలో ఎపిటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాసరెడ్డి,రాష్టకౌన్సిలర్లు క్రిష్ణారెడ్డి, జిల్లాకార్యదర్శి మునివర్ధన్ కుమార్ ,ఈశ్వర్ రెడ్డి,పూర్వ రాష్టకార్యదర్శి జయరామిరెడ్డి ,విశ్రాంతఉపాధ్యాయుడు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో వైభవంగా తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): పట్టణంలో బుధవారం తొలి ఏకాదశి పర్వదిన వేడుకలను వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి వారి దేవస్థాన సముదాయంలో సత్యనారాయణ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ జరిగింది. అదేవిధంగా స్థానిక శ్రీరాములపేట లోని రుక్మిణి పాండు రంగస్వామి ఆలయంలో బుధవారం తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేకువజామున స్వామి, అమ్మవారి మూలవిరాట్లకు విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. సత్యనారాయణ స్వామి చిత్రపటానికి పూజలు చేశారు. కలశంలోకి స్వామిని ఆవాహన చేసి భక్తిశ్రద్ధలతో సత్యనారాయణస్వామి వ్రతం ఆచరించారు. అర్చకులు సత్యనారాయణస్వామి వ్రత మహత్యాన్ని, వ్రతం చేయడం వల్ల కలిగే శుభాలను వివరించారు. అనంతరం రుక్మిణి, శ్రీకృష్ణురి ఉత్సవ మూర్తులను విశేషంగా అలంకరించి ఆలయప్రాంగణంలో కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి కాయాకర్పూరాలను నైవేద్యంగా సమర్పించారు.



ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందచేశారు. సాయంత్రం ఆలయంలో సామూహికంగా విష్ణుసహస్రనామ పారాయణం చేశారు. భక్తిగీతాలు ఆలపించి భజనలు చేశారు. అలాగే మైదుకూరు రోడ్డులోని పాండురంగస్వామి ఆలయంలో తొలిఏకాదశి సందర్భంగా స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. పట్టణంలోని పలు వైష్ణవాలయాల్లో తొలిఏకాదశి సందర్భంగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక లైటుపాళెం వీధిలోని శ్రీ కైవల్య సత్సంగ్ ఎంవీఎస్ ధ్యానమందిరంలో కైవల్య తీర్థస్వామి స్తోత్రరత్నావళి అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆదివారం వరకు గురుపౌర్ణమి వేడుకలను ధ్యానమందిరంలో నిర్వహిస్తున్నారు.

## సమిష్టి కృషితో హత్యరాల ఆలయ అభివృద్ధి



రాజంపేట సూర్య వాస్తవం : ఉమ్మడి కడప జిల్లాలో ఉన్నటువంటి దేవాలయాల్లో ప్రముఖ శైవ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన అత్యరాల శైవ క్షేత్రాన్ని బుధవారం రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ కామాక్షి త్రేతేశ్వర స్వామి వారి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం వేద పండితుల ఆశీర్వచనం,ఆలయ విశిష్టత వారికి వివరిస్తూ అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అంతకుముందు స్వామివారి దర్శనార్థం విచ్చేసిన చమర్తి జగన్ మోహన్ రాజుకు ఆలయ మాజీ చైర్మన్ పూల నరసింహులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు.హత్యరాల దేవస్థానం ఆలయ మాజీ చైర్మన్ పూల నర్సింహులు ఆధ్వర్యంలో  చమర్తి జగన్మోహన్ రాజును ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్లు పూల నరసింహులు, శంకర్ రాజు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్ సతీష్ కుమార్ రాజు,సీనియర్ నాయకులు జీ.వి సుబ్బరాజు, శేషారెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్,తెలుగు యువత పార్లమెంట్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు,ఆలయ మాజీ డైరెక్టర్లు కడప రాంప్రసాద్,తాళ్లపాక సుబ్బరాయుడు,యువ నాయకులు పూల బాలాజీ,చిన్న బాబు, తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** స్థానిక అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం తొలి ఏకాదశి సందర్భంగా ప్రాతః కాలం నుండే స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, విశేషంగా అమ్మవారికి శాకంబరీ (కూర కాయలతో) అలకారం నిర్వహించారు. సాంస్కృతిక పరంగా ఛాయాపతి పావని వారి బృందముచే గాన లహరి కార్యక్రమములు జరిగాయి. కావున వందలాది మంది భక్తాదులు వచ్చి దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అండ్ సహాయ కమీషనర్ శంకర బాలాజీ, చైర్మన్ కొత్త మిద్దె రఘురామి రెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## 24నుంచి శీతల గంగమ్మ జాతర

**సిద్దవటం (సూర్యవాస్తవం):** మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిదిలో ఉన్న పార్వతీపురం గ్రామంలో వెలసిన శ్రీ శీతల గంగమ్మ అమ్మవారి 21వ జాతర మహోత్సవ కార్యక్రమం ఈనెల 24వ తేదీ నుంచి జరుగునని దేవస్థానం కమిటీ వారు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శీతల గంగమ్మ అమ్మవారి జాతరను పురష్కరించుకొని అమ్మవారి గుడిని రంగు రంగులతో అలంకరించి తిరుణాలకు ముస్తాబు చేశారు. ఈనెల 24వ తేదీన అమ్మవారికి పాలాభిషేకం, అలంకరణ, పొంగళ్లు, శక్తి పూజ వంటి కార్యక్రమాలు జరుగున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేస్తామన్నారు. రాత్రి అమ్మవారి కథ. అమ్మవారి ప్రతిమను ఊరేగింపుగా గుడికి చేరుతుందన్నారు. 25వ తేదీన అమ్మవారికి అభిషేకం, అలంకరణ, అమ్మవారి దర్శనం, పొంగళ్ళు, నైవేద్యం వంటి పూజలు జరుగున్నారు. సాయంత్ర అమ్మవారి ఊరేగింపు. కార్యక్రమం జరుగున్నారు. గ్రామ పొలిమేరలో అమ్మవారి ప్రతిమను నిమజ్జనం చేస్తారని కమిటీ వారు తెలిపారు. కావున గ్రామ పంచాయతీలోని రామక్రిష్ణాపురం, వెంకటేశ్వరపురం, మాధవరం-1, రెడ్డినగర్, ఎస్ఆర్ నగర్, బంగారు పేట, లక్ష్మీపురం, అలీనగర్. బెడుసు పల్లె కాలనీ, మహబూబ్ నగర్ గ్రామాల ప్రజలతో పాటు మండలం లోని చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకొని ఆమె కృపకు పాత్రులగుదురని వారు పేర్కొన్నారు.



## ఆవులకు పిండ మార్పిడి విధానం ద్వారా ఒంగోలు గిత్త జననం

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):** రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్నటు వంటి పిండ మార్పిడి విధానంలో అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం శెట్టిగుంట పశువైద్యశాలకు చెందిన జ్యోతి కాలనీ గ్రామంలో కుళాయి లక్ష్మీదేవి అనే రైతుకు చెందిన జెర్సీ ఆవుకు పిండ మార్పిడి విధానం ద్వారా ఒంగోలుజాతి పిండాన్ని 2023 వ సంవత్సరం సెప్టెంబర్ నెల 29వ తేదీన ప్రవేశ పెట్టారు. ఈ పశువుల యొక్క చూలునిర్ధారణ 2023 వ సంవత్సరం డిసెంబర్ 27వ తేదీ జరిగింది. అత్యంత ఉత్తమ జన్యులక్షణాలు కలిగినటువంటి ఒంగోలు జాతి కోడెదూడ జూలై 16వ తేదీన రాత్రి జన్మించిందని వారు తెలిపారు. ఈ యొక్క పిండ మార్పిడి విధానంలో ముఖ్య భూమిక పోషించినటువంటి రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ సీఈవో డాక్టర్ శ్రీనివాసరావు , గుంటూరు లామ్ ఫామ్ ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ ముత్తారావు, రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ అదనపు సీఈవో డాక్టర్ రజనీకుమారి , ఒంగోలు జాతి పిండాన్ని ల్యాబ్ లో తయారు చేసే విధానంలో పాత్ర విధానం పోషించినటువంటి డాక్టర్ శ్రీమన్నారాయణ ,డాక్టర్ శ్రీకాంత్ , కడప జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో డాక్టర్ రమేష్ , వి ఏ ఏస్ డాక్టర్ శివరామిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ శెట్టిగుంట డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ ఈ పిండ మార్పిడి విధానం ద్వారా అంతరించిపోయే దగ్గర్లో ఉండే పశువుల్ని కాపాడుకోవడానికి, అత్యంత ఉత్తమ జెన్యూ లక్షణాలు కలిగినటువంటి పశువులను త్వరితగతిన అభివృద్ధి చేయడానికి ఉపయోగపడుతుందని వైద్యులు తెలిపారు.

## హిందూ,ముస్లిం సోదరులకు తొలి ఏకాదశి, మొహరం పండుగల శుభాకాంక్షలు

**-అన్నమయ్య జిల్లా వైఎస్సార్ సీపీ మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్**



**అన్నమయ్య సూర్య వాస్తవం:** ఆషాఢంలో వచ్చే ఏకాదశిని అన్నమయ్య జిల్లా ప్రజలందరూ ఏడాదిలో వచ్చే పండుగలకు ఇదే మొదటి పండుగగా జరుపుకుంటారని  అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ తెలిపారు.తొలి ఏకాదశి రాష్ట్ర ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు, సకల శుభాలు కలిగించాలని ప్రార్థించారు.ఏకాదశి పండుగను ప్రతి ఇంటా ఆనందంగా జరుపుకోవాలని వారి  ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఇక త్యాగనిరతికి, అనిర్వచనీయ సహనానికి మొహరం ప్రతీకగా నిలుస్తుందని మహమ్మద్ ఖాన్ తెలిపారు. ముహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానాన్ని సంస్మరణగా మొహర్రం జరుపుకుం టున్నామని పేర్కొన్నారు.  కులమతాలకు అతీతంగా ప్రజల ఐక్యతకు వారధిగా మొహరం నిలుస్తుందన్నారు.

# కారంచేడు అమరవీరుల సంస్మరణ సభ..

**అనంతపురం ప్రతినిధి (సూర్య వాస్తవం)**పట్టణం స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం నిర్వహించిన బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు గద్దల నాగభూషణం అధ్యక్షతన కారంచేడు మృత వీరుల సంస్మరణ సభ ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా బిఎస్పీ పార్టీ నాయకులు, కుల సంఘాల నాయకులు, న్యాయవాదులు, కవులు, కళాకారులు, ఉద్యమ నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్మరణ సభను ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ కారంచేడు సంఘటన జరిగి నేటికి 39 సంవత్సరాలు పూర్తయింది. అదేవిధంగా కారంచేడు మారణ హోమం నేటికీ 39 సంవత్సరాల క్రితం అనగా 1985 జూలై 17వ తేదీన ప్రకాశం జిల్లా బాపట్లలో కారంచేడు లోనీ మాదిగ పల్లెలో జరిగింది. ఆరోజు ఆధిపత్య కమ్మ కులానికి చెందిన దాదాపు 3వేల మంది మాదిగలపై దాడి చేసి 6 మందిని చంపారు. 3 మహిళలను మానభంగం చేసి మారణహోమం సృష్టించారు. దీనికంతటికీ కారణం కులవివక్ష, ఆధిపత్య కుల అహంకారం, అసూయా, అక్కసు, భూస్వామ్య వ్యవస్థ, రాజకీయ అండదండలతో జరిగినదని దీనంతటికీ కారణం దళితులు రాజ్యాధికారం లేకపోవడం వల్ల మాత్రమే నని కావున దళితులు, గిరిజన, బలహీన వర్గాలు, మైనారిటీ లు రాజ్యాధికారం చేపట్టిన మాత్రమే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని, అది కేవలం బహుజన సమాజ్ పార్టీ తోనే సాధ్యమని బిఎస్పీ పార్టీ ని బలపరచాలని రాజ్యాధికారం కోసం కృషిచేయాలని కోరారు. కారంచేడు సంఘటన భారతదేశ చరిత్రలో సామాజిక ఉద్యమానికి కీలకంగా మారిందని, ఎన్నో ఉద్యమాలకు నాంది పలికిందని , కత్తి పద్మారావు, బత్తుల పున్నయ్య, బొజ్జా తారకం తదితరులు కారంచేడు సంఘటన తో దళిత మహా సభ ఏర్పాటు చేసి పోరాటం చేస్తూ న్యాయం కోసం పోరాడినారనీ, గుంటూరు జిల్లా కోర్టు, హైకోర్టు చివరికి సుప్రీంకోర్టు వరకు కేసు ను తీసికెళ్లి న్యాయం జరిగేలా పోరాడారని చివరికి విజయం సాధించడంతో చివరి నిందుతులకు యావజ్జీవ, 3 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ సుప్రీం కోర్టు తీర్పు వెలవడించిదని తెలిపారు. ఈ సంఘున తో జరిగిన ఉద్యమం తో ఎస్సీ



ఎస్టీ అట్రాసిటీ చట్టం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యస్ ఆర్ శంకరన్ అనే ఐఏఎస్ అధికారి కృషి వలన గురుకుల పాఠశాలలు సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగినదని కొనియాడారు. కారంచేడు మారణహోమం జరిగి దాదాపు 39 సంవత్సరాలు అయినా కూడా ఇప్పటికీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లపై దాడులు, హత్యలు జరుగుతూనే ఉన్నాయి అని వీటన్నింటినీ కారణం మనువాదులు చేతుల్లో రాజ్యాధికారం ఉంటడం ముఖ్యమైన కారణం అని కావున రాజ్యాధికారం బహుజన చేతుల్లోకి ఎప్పుడైతే వస్తుందో అప్పుడు మాత్రమే వీటన్నింటికీ చరమగీతం అది కేవలం బహుజన సమాజ్ పార్టీ తోనే సాధ్యమని కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి బహుజన సమాజ్ పార్టీ ని బలపరచాలని రాజ్యాధికారం కోసం కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు నాగభూషణం, రాష్ట్ర కార్యదర్శిసింధనూరు నాగరాజు,జిల్లా ఇన్చార్జి కొత్తూరు లక్ష్మీనారాయణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అంకె కుళ్లాయప్ప, గుంతకల్ నియోజకవర్గం అధ్యక్షులు విజయ్, రామాంజనేయులు అనంతపురం నియోజకవర్గం కన్వీనర్ కంచి గోపాల్, న్యాయవాది రంగనాయకులు, కుల వివక్ష పోరాట సమితి సభ్యులు ఆది నారాయణ, నల్లప్ప, తిరుపాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాకే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దువ్వూరులో ఘనంగా మొహారం పండుగ

**దువ్వూరు, సూర్య వాస్తవం :** త్యాగానికి ప్రతీకగా మొహరం పండుగవేడుకలు నిలుస్తాయని ముస్లిం మత పెద్దలు తెలిపారు.బుధవారం మండల కేంద్రమైన దువ్వూరు, ఎం ఎర్రబల్లె గ్రామాలలోని పీర్లు ఊరేగింపుచేశారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రాణత్యాగం చేసిన కర్బాల అమరులను స్మరించుకోవడమే మొహరం, ప్రేమ, త్యాగం, శాంతి సందేశాన్ని తెలిపే మోహరం ప్రపంచ మానవాళికి స్ఫూర్తిదాయకమని ముస్లిం పెద్దలు తెలిపారు. దువ్వూరు లో సాయంత్రం అంగరంగ వైభవంగా దువ్వూరు పురవీధుల్లో బాదుల్లా పీరు, బంగారు పీరు, హైదర్ వారి వీరు లను ఘనంగా మెరవని చేశారు. ఎర్రబల్లి గ్రామంలో కూడా పీర్లను పురవీధుల్లో ఊరేగింపు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

